క్లుప్తంగా

మార్పు చూడండి.. మంచి నిర్ణయం తీసుకోండి

సత్తెనపల్లి: ఈ ఐదేళ్లలో చోటుచేసుకున్న మార్పును చూడండి..రేపు జరిగే ఎన్నికల్లో ఎవరికి ఓటేయాలనే విషయమై కుటుంబసభ్యులతో చర్చించి మంచి నిర్ణయం తీసుకోండంటూ మంత్రి అంబటి రాంబాబు సతీమణి విజయలక్ష్మి ప్రజలను అభ్యర్థించారు. పట్టణంలోని 11వ వార్డు రఘురామ్‌నగర్ లో ఆమె ప్రచారం నిర్వహించారు. అపార్ట్ మెంట్లలోని వారిని కలుస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి అనిల్ కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లను వేసి గెలిపించాలని ఆమె కోరారు. మంత్రి తనయ డాక్టర్ అంబటి మనోజ్ఞ, కౌన్సిలర్ గుజర్లపూడి సతీష్, వృందా మహిళా కళాశాల డైరెక్టర్ గంగారపు అనూష, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రచారపర్వం

అచ్చంపేట: నెలన్నరగా కొనసాగిన ఎన్నికల ప్రచారపర్వం శనివారం సాయంత్రంతో ముగిసింది. గ్రామ గ్రామాన భారీ ర్యాలీలతో ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు ప్రజలు బ్రహ్మరథంపట్టారు. మరోవైపు టీడీపీ, జనసేన కీలక నాయకులు వైఎస్సార్ సీపీలోకి చేరడంతో ప్రతిపక్ష కూటమి నాయకులు ప్రచారంలో డీలా పడ్డారు. ఇదిలా ఉండగా చివరిరోజైన శనివారం ఎమ్మెల్యే నంబూరు విజయాన్ని కాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులైన సతీమణి వసంతకుమారి, తనయుడు కళ్యాణచక్రవర్తి తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం



అమరావతి: ఈ నెల13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలను సక్రమంగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పెదకూరపాడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శ్రీరాములు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పోలింగ్‌బూత్‌ల వద్ద చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 44 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని ఈ కేంద్రాలలో శాంతిభద్రతల పరిరక్షణకు పెద్ద ఎత్తున కేంద్ర సాయుధ బలగాలు, కర్ణాటక పోలీసులు విధులు నిర్వహిస్తారన్నారు.

విజయం మనదే



మాట్లాడుతున్న వసంతకుమారి

అచ్చంపేట: ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి బాటలోనే ఎమ్మెల్యే శంకరరావు నడుస్తున్నారు. ఎలాంటి వివక్షత లేకుండా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాలకు మేలు చేశారు. మేలు జరిగితేనే ఓటు వేయండి అనే నినాదంతోనే ముందుకెళుతున్నాం. కాబట్టే ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నామని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి తెలిపారు. శనివారం ఆమె సాక్షితో మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలతో నేరుగా మమేకమయ్యామని, వారికి ఏంకావాలో తెలుసుకోగలిగామన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజా సేవచేసేందుకే వచ్చామని తెలిపారు. 2019 నుంచి ఇప్పటిదాకా సాధ్యమైనంతమేర నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశామన్నారు. కాబట్టే సీఎం జగన్ మళ్లీ నంబూరు శంకరరావుకు అవకాశమిచ్చారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయమని ఆమె స్పష్టం చేశారు.

నా జీవితం ప్రజలకు అంకితం



క్రోసూరులో ర్యాలీకి హాజరైన ప్రజలు

- పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరుశంకరరావు.
- వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు
- అమరావతి, లింగాపురం, బలుసుపాడు, పరస, 75 త్యాళ్లూరు, పెదకూరపాడు,లగడపాడు, గారపాడు, అందుకూరు మీదుగా క్రోసూరు వరకు భారీ ర్యాలీ
- ఐదేళ్ల సేవకు ప్రజాదరణతో మరింత బాధ్యత పెరిగిందన్న నంబూరు



క్రోసూరులో ర్యాలీ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరుశంకరరావు

క్రోసూరు, అమరావతి, పెదకూరపాడు : తన జీవితం పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు అంకితమని, ఆజన్మాంతం రుణపడి ఉంటానంటూ పెదకూరపాడు శాసనసభ్యులు, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు ఉద్వేగభరితంగా వ్యాఖ్యానించారు. శనివారం అమరావతి నుంచి క్రోసూరు వరకు ఆయన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ సాగింది. ప్రచారయాత్ర అమరావతిలో ప్రారంభమై లింగాపురం, బలుసుపాడు, పరస, 75 త్యాళ్లూరు, పెదకూరపాడు,లగడపాడు, గారపాడు, అందుకూరు మీదుగా క్రోసూరు వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో నంబూరు మాట్లాడారు. 2019 నుంచి ఇప్పటిదాకా ప్రజలే కుటుంబంగా భావించి సేవ చేశానన్నారు. గతమూడు దశాబ్దాల్లో జరగని అభివృద్ధిని సీఎం జగన్ ప్రోత్సాహంతో ఐదేళ్లలో చేసి చూపించానన్నారు. అమరావతి - బెల్లంకొండ రోడ్డు పూర్తి కాబోతుంద న్నారు. క్రోసూరుకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ తెప్పించానన్నారు. నియోజకవర్గంలో రూ. 27 కోట్లతో ఆస్పత్రులు నిర్మించా మన్నారు. గ్రామగ్రామాన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు తీసుకువచ్చానన్నారు. గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ఏర్పాటుతో ఎడ్యుకేషనల్ హబ్ గా అచ్చంపేటను మార్చానన్నారు. కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ దశ దాటించామన్నారు. ఆ బ్రిడ్జి పూర్తైతే అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ మండలాలు ఆర్థికంగా బలపడతాయన్నారు. సీఎం జగన్ నవరత్నాలతో ప్రతి ఇంటికి సంక్షేమం అందించామన్నారు. మన సంక్షేమ పథకాలను విమర్శించిన చంద్రబాబు ఇప్పుడు అవే ఇస్తామంటున్నారని ప్రజలు ఈ విషయంపై విజ్ఞతతో ఆలోచించి ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ పి. అనిల్ కుమార్ యాదవ్ కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ర్యాలీలో ఎమ్మెల్యే సతీమణి నంబూరు వసంతకుమారి, కుమార్తెలు తులసి ,లహరి , కోడలు శ్రీవల్లి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

విజయోస్తు శంకరన్నా..

ఎన్నికల ప్రచారంలో చివరి రోజు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు టాప్ గేర్ లోకి వెళ్లారు. అమరావతి అమరలింగేశ్వరుని సాక్షిగా ప్రారంభమైన ర్యాలీ ప్రతి గ్రామంలో అపూర్వ స్వాగత సత్కారాల మధ్య సాగింది.లింగాపురం, బలుసుపాడు, పరస, 75 త్యాళ్లూరు, పెదకూరపాడు,లగడపాడు, గారపాడు, అందుకూరు మీదుగా క్రోసూరు వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఎమ్మెల్యే నంబూరుకు బ్రహ్మరథం పట్టారు. ర్యాలీ పొడవునా జై జగన్, జై శంకరన్న నినాదాలలు మారుమోగాయి. జన ప్రభంజనం మధ్య సాగిన భారీ ర్యాలీ విజయ యాత్రను తలపించింది.



వైకుంఠపురానికి చెందిన పది కుటుంబాల వారిని పార్టీలోకి అహ్వానిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి..

అమరావతి : పెదకూరపాడు లో టీడీపీ, జనసేన నుంచి పార్టీవీడిన వారి సంఖ్య తగ్గడం లేదు. శనివారం పలు ప్రాంతాలకు చెందిన టీడీపీ, జనసేనలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఆయన తనయుడు కళ్యాణ్ చక్రవర్తి సమక్షంలో వైఎస్సార్ సీపీ గూటిలోకి చేరారు. ఈమేరకు చేరినవారికి కండువా కప్పి స్వాగతించారు.



నంబూరు కళ్యాణ్ చక్రవర్తి సమక్షంలో చేరిన అమరావతి టీడీపీ కార్యకర్తలు

సీఎం జగన్ ముస్లింల పక్షపాతి



వేదికపై మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- పట్టణంలో ముస్లిం వర్గాల ఆత్మీయ సమావేశం



మాట్లాడుతున్న కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

సత్తెనపల్లి: దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని, అదే పంథాలో ఆయన తనయుడు సీఎం జగన్ మోహన్ రెడ్డి నడుస్తున్నారని రాష్ట్ర జనవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముస్లిం వర్గాల ఆత్మీయ సమావేశంలో కర్నూలు శాసన సభ్యుడు హాఫీజ్‌ఖాన్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరో రెండు అడుగులు ముందుకు వేసి ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ముస్లింలకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చారన్నారు.

మైనారిటీలకు అధిక ప్రాధాన్యం : హాఫీజ్ ఖాన్

కర్నూలు శాసనసభ్యుడు ఎండీ హాఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ..సీఎం జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో ఐదుగురికి ఎమ్మెల్యేలుగా అవకాశం కల్పిస్తే, 2024 ఎన్నికల్లో ఏడుగురికి సీట్లు ఇచ్చారన్నారు. నలుగురికి శాసన మండలికి పంపించారన్నారు. దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ రద్దు చేస్తామని ప్రకటించిన బీజేపీ దాంతో అంట కాగుతున్న టీడీపీ, జనసేన వైఖరిని ముస్లిం సోదరులందరూ గమనించాలన్నారు. భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి విద్య మాత్రమే అన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో బడి ఈడు పిల్లలంతా పాఠశాలలోనే ఉన్నారన్నారు. ముస్లిం మైనారిటీలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. మీరు పడిన కష్టం మీ పిల్లలు పడకుండా మెరుగైన భవిష్యత్తు అందించాలన్నదే జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. ప్రస్తుత పాలన, గత పాలన మధ్య వ్యత్యాసాన్ని బేరీజు వేసుకోవాలన్నారు. ఈ నెల 13న జరగబోయే ఎన్నికల్లో సత్తెనపల్లి శాసనసభ్యునిగా అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ పి అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

అంబటికి మద్దతుగా ప్రచారం



పణిదంలో ప్రచారం చేస్తున్న నాయకులు

సత్తెనపల్లి: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ పట్టణంలోని 8, 9, 28 వార్డుల్లో కౌన్సిలర్లు గుజ్జర్లపూడి ప్రమీల, చుక్కా శాంతి శ్రీ సాగరిక, షేక్ తాహేర్ ఉన్నిసా వేరువేరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పణిదంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పంచుమర్తి అప్పారావు, గ్రామ సర్పంచ్ వేమవరపు బుల్లిబాబు, చుక్కా మోషే, రేపూడి విజయ్‌కుమారి, షేక్ మహమ్మద్ ప్రచారం చేపట్టారు.



28వ వార్డులో అంబటి రాంబాబుకు ఓటేయాలంటూ ప్రచారం చేపట్టిన గని, నాయకులు

టీడీపీలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

సత్తెనపల్లి : టీడీపీలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగిన సంఘటన శనివారం రాత్రి సత్తెనపల్లిలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని టీడీపీకి చెందిన ఎలినేడి శ్రీనివాస్, 12వ వార్డు మాజీ కౌన్సిలర్ సరికొండ వెంకటేశ్వరరాజు (మార్కెట్ రాజు)ల మధ్య వివాదం తలెత్తింది. ఇదిలా ఉండగా పట్టణంలోని రఘురామ నగర్ లో కోడెల శివప్రసాదరావు కార్యాలయ సమీపంలో ఓట్లకు నగదు ఇవ్వలేదంటూ ఆ పార్టీలో 18వ వార్డుకు చెందిన కొందరు రోడ్డుపై ఆందోళన నిర్వహించారు. ఈ వ్యవహారాలు చర్చనీయాంశంగా మారాయి.

బెల్లంకొండలో నంబూరుకు నీరాజనం

బెల్లంకొండ: బెల్లంకొండ మండలంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు ప్రజలు నీరాజనం పలికారు. ఊరు ఊరంతా కదిలి వచ్చి ప్రచారంలో హాజరై మద్దతు తెలిపారు. శనివారం చంద్రాజుపాలెం నుంచి బెల్లంకొండ వరకూ ఎమ్మెల్యే శంకరరావు భారీ ర్యాలీతో పాటుగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ..జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో గేమ్ చేంజర్ గా మారిందన్నారు. విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన జగనన్నను గెలిపించాలని అభ్యర్థించారు. ఈనెల 13న జరిగే పోలింగ్ లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పెదకూరపాడులో తనను, ఎంపీ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు.

బహిరంగ ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సత్తెనపల్లి బ్రాంచి వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా కట్టిబోయిన కాటమరాజు గారి కుమారుడు పాపారావు గారి ఆస్తి తనఖా పెట్టుకొని ఋణం పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎట్టి అభ్యంతరములు క్రయములు ఉన్నచో 7 రోజులలోపు తెలియజేయవలెను. ఎట్టి అభ్యంతరములు క్రయములు రానిచో మా క్లయింట్ సదరు కట్టిబోయిన పాపారావు గారికి ఋణం మంజూరు చేయును.

షెడ్యూలు: పల్నాడు డి॥ నర్సరావుపేట రి.డి సత్తెనపల్లి సబ్ డి॥ యిలాకా, సత్తెనపల్లి మండలం ఆబ్బూరు గ్రామ పంచాయితీ ఏరియాలోని అబ్బూరు గ్రామ డి.నెంబర్ 342 కు య.37-25 సెంట్లు మింజుమలె సీకు దఖలు పరిచిన ఖాళీ స్థలమునకు హద్దులు. తూర్పు: పంచాయితీ బజారు హద్దు ఆ31లు, దక్షిణం: మానుకొండ మునలయ్య ఇంటిగోడ హద్దు ఆ81 అంగిలు, పడమర: పంచాయితీ బజారు హద్దు ఆ35 అంగిలు, ఉత్తరం: మానుకొండ నరసింహారావు స్థలము హద్దు ఆ 62 అంగిలు ఈ హద్దుల మధ్య చ.గ. 238 లు (రెండు వందల ముప్పది ఆరు చదరపు గజములు లేక 198.24 చ.మీ.లు గల ఖాళీ స్థలము కలదు. ఈ ఆస్తికి సంబంధించిన డాక్యుమెంట్ నెం.4239/2011. SRO సత్తెనపల్లి

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ
న్యాయవాదులు, ఐవర్లైను, రవీంద్రనగర్, గుంటూరు.
9030595227, 9848052914

బహిరంగ ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సత్తెనపల్లి బ్రాంచి వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా దమ్మాలపాటి వెంకటేశ్వర్లు గారి కుమారుడు దమ్మాలపాటి వీరాంజనేయులు వారి ఆస్తి తనఖా పెట్టుకొని ఋణం పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎట్టి అభ్యంతరములు క్రయములు ఉన్నచో 7 రోజులలోపు తెలియజేయవలెను. ఎట్టి అభ్యంతరములు క్రయములు రానిచో మా క్లయింట్ సదరు దమ్మాలపాటి వీరాంజనేయులు గారికి ఋణం మంజూరు చేయును.

షెడ్యూలు: పల్నాడు డి॥ నర్సరావుపేట రి.డి సత్తెనపల్లి సబ్ డి॥ యిలాకా, ముప్పాళ్ళ మండలంలోని దమ్మాలపాడు గ్రామ పంచాయితీకి చెందిన దమ్మాలపాటి గ్రామకంఠ సర్వే నెంబరు 216 రు య.30-12 సెంట్లు మింజుమలె జోన్ నెం.5-6 రు అసెస్‌మెంట్ నెంబరు 542 రు గల సీకు దఖలు పరిచిన ఖాళీ స్థలముల హద్దులు. తూర్పు: షేక్ కిలార్ వగైరాల మాయనీల్ల స్థలం హద్దు ఆ15లు, దక్షిణం: దమ్మాలపాడు కోటేశ్వరరావు వగైరాల స్థలం హద్దు ఆ47లు, పడమర: పంచాయితీ బజారు హద్దు ఆ8 అంగిలు, ఉత్తరం: దమ్మాలపాటి లావణ్య స్థలం హద్దు ఆ31లు తిరిగి తూర్పు: దమ్మాలపాటి వీరాంజనేయులు స్థలం హద్దు ఆ8 అంగిలు, తిరిగి ఉత్తరం: దమ్మాలపాటి వీరాంజనేయులు స్థలం హద్దు. ఈ హద్దుల మధ్యస్థమైన చ.గ. 96.61లు (తొంభై ఆరు పాయింట్ ఆరు ఒకటి చదరపు గజములు) లేక 81.15 చ.మీ.లు గల ఖాళీ స్థలము గలదు. ఈ ఆస్తికి సంబంధించిన డాక్యుమెంట్ నెం.5446/2022. SRO సత్తెనపల్లి

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ
న్యాయవాదులు, ఐవర్లైను, రవీంద్రనగర్, గుంటూరు.
9030595227, 9848052914

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

HOME TUTIONS

■ Suhaas tutions, Home Tutions available for all classes (State, CBSE, ICSE Syalabus) IIT Maths, Inter (Maths, Physics & Chemistry) Hindi & English, for all classes available ✆9491984969

REAL ESTATE

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మరెక్కడైనా ప్లాట్స్ అ/కొ జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 7382396677

■ గుంటూరులో కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ఇళ్లు, స్థలాలు, పొలాలు, ప్లాట్లు, అమ్మదలచినా, కొనదలచినా సంప్రదించగలరు. 6281484079

■ గుంటూరు మున్సిపల్‌కార్పొరేషన్ పరిధిలోని అప్రూవ్ లేఅవుట్‌లోని కార్నర్ ప్లాట్ చ॥గ॥ 10200 & ఈ వెంచర్ నందు 60 Flats, 1000 Sft, 2BHK, 21 లక్షలు మాత్రమే ✆9966980009

■ ఓనర్ కన్స్ట్రక్షన్ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్ చైతన్య స్కూల్ దగ్గరలో 115 చ॥గ॥ పడమర ఫేస్ G+1 బిల్డింగ్ & ఆంజనేయకాలనీ Opp: భవానీపురంలో 148 చ॥ ఉ/పే స్థలం అమ్మకం కలదు. 8019745977

■ గుంటూరు జిల్లాలో జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ.స్పాట్ రిజిస్ట్రేషన్. 9848986831

FLAT FOR SALE

■ గుంటూరు కొరిటిపాడు, సాయిబాబా రోడ్ 4వ లైన్‌లో శ్రీ భార్గవ కన్స్ట్రక్షన్స్ నందు 1150 2bhk & 1660 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిష్డ్, రెడీటు ఆక్యుపై : 7569482496

■ 30 లక్షలకే గుంటూరు విద్యానగర్‌లో 3/8 లైన్‌లో గ్రూప్‌హౌస్ లోని ఫ్లాట్ అమ్మబడును. కొన్నవారికి 11 సెంట్ల Avacado వ్యవసాయ భూమిలో ప్లాట్ ఉచితం. ఫోన్ 85000 31223.

HOUSE FOR SALE

■ గుంటూరు ఆర్.అగ్రహారం, వెలగచెట్టు నందు డోర్ నెం: 24-10-43, 108చ॥గ॥ వాస్తు ఫేస్, డాబా ఇల్లు అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ 9652993865, 9676215625

■ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్, రెడ్డిపాలెం నందు 92 గజాలలోని, గ్రౌండ్ ఫ్లోర్, వెస్ట్‌ఫేసింగ్ గల సింగిల్ BHK హౌస్ అమ్మకమునకు కలదు ✆6281276577

■ గుంటూరు సిటీ అమరావతి రోడ్ టచ్ గ్రీన్ వ్యాలీ సమీపంలో 215 చ॥గ॥ స్థలం మొత్తం లో G+1 ఇండిపెండెంట్ హౌస్ 2600 sft మంచి చ॥ 6200/- గ్రౌండ్ వాటర్, మున్సిపల్ లైన్, బ్యాంక్‌లోన్. ఫోన్ 9849610021.

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్‌లు, పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

■ నాగార్జున యూనివర్సిటీ ప్రక్కన మెయిన్ రోడ్డు నుండి 3rd బిట్ 550 చ॥గ॥ ఓపెన్ సైట్ అమ్మకానికి కలదు. ఫోన్ : 90142 95575, 70983 99999

TOLET COMMERCIAL

■ 15000 SFT కమర్షియల్ బిల్డింగ్ షాపింగ్ మాల్స్‌కు, సూపర్‌బజార్, రిలయన్స్ మార్ట్, మోర్, టీసీ లాంటి పెద్ద ఆఫీసులకు రెంటల్ లీజుకు ఇవ్వబడును. స్థలం: SBI బజార్ బ్రాంచ్ బ్యాంకు ఎదురు, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా. 9059175775, 9550199608

SERVICES

■ CC కెమెరాలు అమర్చబడును. మరియు అద్దెకు ఇవ్వబడును & సోలార్ ప్యానెల్స్ అమర్చబడును. సంప్ర॥ ✆9440035334, 9160488582

BOREWELLS

■ విజయదుర్గా బోర్‌వెల్స్ 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర: హరిహరమహల్ ఎదురుగా LVR షెడ్ ప్రక్కన, GNT. 9866222717, 9848183887

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మిషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు. 9310515624, 8800496710

HEALTH CARE

■ త్రాగుడు మాన్పించండి, త్రాగేవారికి తెలియకుండానే, అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు కొట్టకల్ కేరళ మందులతో వైద్యం. సంప్ర॥ ✆9440870099

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ. లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

WANTED

■ ITC డిస్ట్రిబ్యూటర్ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. అర్హత: ఇంటర్ బైక్ తప్పనిసరి. జీతం: 12000 + inc సంప్ర॥ గుంటూరు ✆9603534145

■ రేపల్లె దగ్గరున్న భారత పెట్రోలు బంకులో పనిచేయుటకు ఆసక్తి కలవారు కావలెను. చదువు అనుభవం ఇంత కావాలని నిబంధనల లేదు. వసతి+మంచి జీతం+ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ 9246164672

■ St'Ann's Junior College for Girls Ponnapalli, Cherukupalli Wanted qualified and experienced lecturers of Maths & Science Subjects. 7032362156, 8121824397

■ Wanted Male Campus incharges Qualification Any Degree. Must be Married. Salary Upto: 20,000/- place of work Master Minds College. Guntur. Contact: 9248733344

■ Wanted Male HR Qualification Any Graduation Salary Upto: 20,000/- Contact: 8008550165

■ క్లాసు ఇంఛార్జీలు, రికార్డు అసిస్టెంట్లుగా పనిచేయుటకు స్త్రీలు కావలెను. పనిచేయు స్థలం పెదపలకలూరు, శ్యామలనగర్, అర్హత: ఏదైన డిగ్రీ. మంచి జీతము ఇవ్వబడును. మాస్టర్ మైండ్స్. సంప్ర॥ 9100024059

■ Wanted Unmarried Lady Computer Operator Qly: MS Office. Contact: Mrs Bhanu Madem, Nehru Nagar, Gnt, Ph: 7569134943. Salary : 11k Timings:10.30 am to 7.00pm

■ Wanted Principal & Teachers for all subjects from Nursery to 7th class. Vara Lakshmi School, VVIT College Road, Nambur ✆8125513003, 9948913281, 9848357242

■ మహిళలకు గోల్డెన్ ఛాయిస్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో ఇన్సూరెన్స్ డిస్ట్రిబ్యూషన్, సేల్స్ మేనేజర్స్ కావలెను. P/T వర్క్ ఫ్రమ్ హోమ్ స్త్రీ/పు జీతం+INC+టీమ్స్ ఆన్‌రోల్‌జాబ్. 9949839400

■ జయలక్ష్మి హోండా టూ వీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, డ్రైవర్స్, PDI మెకానిక్స్ కావలెను. 9814455555

■ గుంటూరు చంద్రమౌళినగర్, గోరంట్ల విద్యాసంస్థల నందు పనిచేయుటకు సెక్యూరిటి గార్డులు వెంటనే కావలెను. ఫోన్: 8985250265, 6304407838

■ Godrej interio, Guntur requires sales executives (male & female), Drivers. 7095951269

■ అనుభవజ్ఞులైన ఫుల్‌టైమ్ Tally అకౌంటెంట్ కావలెను. GST రిటర్న్స్ మరియు ఇంకమ్‌టాక్స్ అనుభవం ఉండాలి. మహాలక్ష్మి ఇండస్ట్రీస్, మంగళగిరి. ✆ 9581555529

■ Wanted Teachers, Mother Teachers Class-II, Lady Teacher for Sci(III-VII), Higher section Phy, Eng, Hin (VIII-X), GKR High School, Pattabhipuram, 1st line ✆9493765984

■ 10th,ఇంటర్‌కు,ఇంగ్లీష్,హిందీ,తెలుగు, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, సైన్స్‌కు & కంప్యూటర్ ఫ్యాకల్టీస్, టెలికాలర్స్, P/F రిసెప్షనిస్ట్ కావలెను లేడీస్‌కు ప్రాధాన్యం,బ్రాడీపేట,గుంటూరు. 8639024439

■ NATCO School of Learning Managed by Hippocampus at Ponnur. A CBSE school is looking for Teachers with experience and good communication skills. Send your CV to 2401@hippocampus.in ✆8106800119

■ రాయల్ ఎన్‌ఫీల్డ్ షోరూం, గుంటూరు నందు పనిచేయుటకు 2సం॥ల అనుభవం గల మేనేజర్, డేటాఎంట్రీ ఆపరేటర్(F), టెలికాలింగ్(F), సర్వీస్ ఇన్‌ఛార్జ్, మెకానిక్స్ కావలెను. 8341622655

■ గుంటూరు పెదపలకలూరు రోడ్‌లో గల Toppers IIT అకాడమిలో పనిచేయుటకు ఇన్‌ఛార్జ్ M/F, రిసెప్షనిస్ట్ (F), వార్డెన్ (F) కావలెను. సంప్ర: 7671875165

■ Kanna Schools, Guntur require English, Hindi, Maths, Science, Social studies, Computer Faculty for Higher & Lower classes and Mother teachers. Whatsapp ✆ 9440644248

■ గుంటూరు బృందావన్‌గార్డెన్స్‌లోని Bobalack Pearl షాపు నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కమ్ హెల్పర్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం ✆9392165395,9849964858

■ Wanted teacher LKG to 10th class Viswajanani High School, Sangadigunta, Indira Colony 6th Line, Guntur. 855 893 767

■ గుంటూరులోని ప్రముఖ విద్యా సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. వర్క్ టైం: 10AM-6PM మంచిజీతం, అర్హత:డిగ్రీ ✆9052614217, 9491583858

■ Need Collection Executives on commission basis Full time & Part time available. Contact: 8121502699 / 9985895737

■ Wanted Sales executives for NEXA Car Showroom in Guntur /Rural areas. Experience / Fresher in Sales can apply. 9100787054

■ విజయవాడలో ఇంటి వద్దనే ఉండి Male పేషెంట్‌ని చూసుకొనుటకు అనుభవం గల నర్సు (M) మరియు వార్డ్ బాయ్ కావలెను. వసతి + భోజనం + మంచి జీతం ✆ 98850 25559, 78158 35561

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 95028 15217

■ చీరాలలోని టిప్‌టాప్ డ్రైక్లీనర్స్ షాపు నందు పనిచేయుటకు పురుషులు కావలెను 18 నుండి 30 సం॥ జీతం 10 వేలు చీరాల వారికి ప్రాధాన్యం ✆ 98084 63553

■ బ్రాహ్మణుల ఇంట్లో వుండి 24 గం. ఇంటి పని వంటపని చేయుటకు మనుషులు కావలెను. 24 గం॥ బెడ్ పేషెంట్ కేర్ టేకర్ కావలెను. జీ॥ 20-30 వేలు బ్రాహ్మణులు కావలెను. ✆ 9676744152, 9492004554

■ Urgent Requirement for SSNP school CBSE Martur, Bapatla. Eng, MA B.Ed-1, BA B.Ed -1, Maths MSc B.Ed-1 B.Sc B.Ed -2, Science B.Sc B.Ed -2, M.Com- 1, MBA -1 MCA -1, Computer & Admin assistants -2 Male & Female Warden-2, Nurse -1, PRO -1 Ph. ✆ 93986 67894, 91004 63624.

■ దాచేపల్లి దగ్గర సిమెంట్ ఫ్యాక్టరీలో అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 16 వేలు, ఫ్రీ రూం, భోజనం 20 రూ॥లు, దాచేపల్లి చుట్టు ప్రక్కల గల వారు సంప్ర॥ 8464835928, 6304488636

■ Meito Bubble Tea Wanted Area Developer and Franchisee all over India - Contact: 9363688590 or www.meito.in

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/నర్సులు కావలెను. జీతం 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. HYD. ఫోన్. 8966588882, 8019117633

■ సాయి శ్రీ కన్సల్టెన్సీ నందు పర్మినెంట్ ఎంప్లాయిగా పనిచేయుటకు IT Returns, GST ఫైలింగ్ చేయుటకు అనుభవం గల Male / Female అకౌంటెంట్ కావలెను. ఫోన్ : 96828 65527

సాక్షి క్లాసిఫైడ్స్

గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు)

ప్రతి అదనపు లైను రూ. 100/- మాత్రమే

ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం

ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

ఈ పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి

గుంటూరు

7075167541
7075167663

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.